ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 183 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 10 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# భద్రతా వలయంలో ఢిల్లీ!

## అన్ని అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా

- సీఈసీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల భారీ నిరసనలకు పిలుపు
- ఢిల్లీలో 20 వేల మంది బలగాలతో కఠిన భద్రతా ఏర్పాట్లు
- 57 మెట్రో స్టేషన్ల మూసివేయాలన్న పోలీసులు.. పలు రైళ్ల సర్వీసులు రద్దు
- జంతర్ మంతర్ వద్ద నిరసనకు పోలీసుల అనుమతి నిరాకరణ
- పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్షలు




**హైదరాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం)**

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి తలపెట్టిన భారీ నిరసనల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. 20,000 మందికి పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించి, దేశ రాజధానిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన అధికారిక పర్యటనలు, అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్నారు. గత రెండు రోజులుగా ఆయన ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ఈరోజు జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసన ప్రదర్శనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. భద్రతా చర్యల్లో భాగంగా, ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను రెండు రోజుల పాటు మూసివేయాలని పోలీసులు మెట్రో అధికారులను కోరారు. అలాగే, న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చే పలు రైళ్లను ఈరోజు రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. జంతర్ మంతర్ పరిసరాల్లో సీసీటీవీలు, ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలతో నిఘాను కట్టుదిట్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నివాసం, ఈసీ కార్యాలయం వద్ద ఇప్పటికే ఉన్న జడ్+ భద్రతతో పాటు భారీగా భద్రతను పెంచారు. ఇదిలా ఉండగా, ఢిల్లీకి వస్తున్న తమ కార్యకర్తలను నాగ్‌పూర్, భోపాల్ వంటి నగరాల్లోనే పోలీసులు అడ్డుకుంటున్నారని సీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులపై కూడా ప్రత్యేక నిఘా పెట్టినట్లు అధికారులు వెల్లడించారు.



# మెట్రోపై ఆంక్షలెందుకు?

## సీజేపీ నిరసనల వేళ సుప్రీంకోర్టు ఫైర్!

## ఈగను చంపేందుకు పెద్ద సుత్తి అవసరం లేదు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం)**

ఢిల్లీలో మెట్రో స్టేషన్లు, రైళ్ల సేవలపై ఆంక్షలు విధించడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. భద్రతా చర్యలు అవసరమే అయినా ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయడం సరికాదని స్పష్టం చేసింది. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ శనివారం తలపెట్టిన నిరసన దృష్ట్యా ఢిల్లీ మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్ల మూసివేతపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఆంక్షల వల్ల వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వెల్లడించింది. ఒక ఈగను చంపడానికి భారీ సుత్తిని ఉపయోగించలేమంటూ అభిప్రాయపడింది. భద్రత పేరుతో నగరంలో రాకపోకలన్నీ నిలిపివేయడం సరికాదని స్పష్టం చేసింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది.

**ప్రజా రవాణా ఆపేస్తే ఎలా?**

ఢిల్లీలో అక్టోబర్ 10న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసన చేపట్టనున్న నేపథ్యంలో అధికారులు భారీగా ఆంక్షలు విధించారు. నిరసనకారులు సున్నిత ప్రాంతాల వైపు వెళ్లకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పలు మెట్రో స్టేషన్ల ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను మూసివేయడంతో పాటు కొన్ని రైళ్లను కూడా రద్దు చేశారు. ఈ నిర్ణయాలను సవాలు చేస్తూ సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

ఆ పిటిషన్‌పై శుక్రవారం విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని, ఉద్యోగాలు, ఇతర అవసరాల కోసం ప్రయాణించే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొంది. యువత, వృద్ధులు సహా అనేక మంది ప్రజా రవాణాపైనే ఆధారపడతారని ధర్మాసనం గుర్తు చేసింది. ప్రజలకు కనీస రవాణా ...మిగతా 2లో

# దసరా సందర్భంగా సొంతూళ్లకు ప్రజలు



## కిటకిటలాడుతున్న బస్టాండ్‌లు

**హైదరాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్‌లో పలు బస్టాండ్‌లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. దసరా సెలవుల నేపథ్యంలో నగరవాసులు తమ సొంతూళ్లకు పయనమవుతున్నారు. ఫలితంగా వివిధ జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే వారితో బస్టాండ్‌లలో రద్దీ నెలకొంది.హైదరాబాద్‌లో పలు బస్టాండ్‌లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. దసరా సెలవుల నేపథ్యంలో నగరవాసులు తమ సొంతూళ్లకు పయనమవుతున్నారు. ఫలితంగా వివిధ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే వారితో బస్టాండ్‌లలో రద్దీ నెలకొంది. పండుగ సందర్భంగా ...మిగతా 2లో

## జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు

# నెలలోగా పరిష్కారం

## సీఎం రేవంత్ రెడ్డి హామీ అమలులో భాగంగా ఈ నిర్ణయమని వెల్లడి

## దరఖాస్తుల పరిశీలనకు ఆదేశాలు జారీ చేశామన్న మంత్రి

**హైదరాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం)**

రాష్ట్ర వ్యాప్తంగా మళ్లీ సమగ్ర భూ సర్వే చేపట్టేందుకు కాంగ్రెస్ సర్కార్ సిద్ధమైంది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని పలు గ్రామాల్లో చేపట్టిన భూసర్వే ప్రక్రియను ఈ ఏడాది నవంబర్ లోపు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా మళ్లీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోయే సమగ్ర భూ సర్వేను ఏడాదిన్నర లోపు పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. సమగ్ర రీ భూసర్వేపై శుక్రవారం సచివాలయంలో సర్వే పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన అధికారులతో భూసర్వే పురోగతిపై మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 125 ఏళ్ల తర్వాత సమగ్ర భూసర్వేకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ క్రమంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని, సర్వేలో వేగం పెంచుతామన్నారు. అధికార యంత్రాంగం కూడా అత్యంత బాధ్యతతో తమ విధులు నిర్వర్తించా లన్నారు. భూసర్వేను నిరంతరం పర్య వేక్షించేందుకు ఏడు జోన్లకు రెవెన్యూ, సర్వే డిపార్ట్‌మెంట్ల నుంచి ఇద్దరు చొప్పున మొత్తం 14 మంది అధికారులను నియమించామన్నారు.






వర్షాభావ పరిస్థితులపై 12న

# సీఎం రేవంత్ ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిసితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 12వ తేదీన మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్ డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు.

# నవీ పిళ్లైకు నోబెల్ శాంతి పురస్కారం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం)**

అంతర్జాతీయ న్యాయం, మానవ హక్కుల కోసం దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న భారత సంతతి న్యాయమూర్తి నవనీతం 'నవీ' పిళ్లేను 2026 సంవత్సరానికి గాను అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి పురస్కారం వరించింది. యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేక నేరాలు, జాతి నిర్మూలన వంటి తీవ్రమైన అంశాలపై నేరస్థులను చట్టం ముందు నిలబెట్టేందుకు ఆమె చేసిన విశేష కృషికి గుర్తింపుగా నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ఈ ప్రకటన చేసింది. అసాధారణమైన ధైర్యం, నైతిక నిబద్ధతతో ప్రపంచ న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆమె పోషించిన పాత్రను కమిటీ కొనియాడింది.దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో వర్ణవివక్ష పాలనలో మగ్గుతున్న ఒక భారత తమిళ మూలాలు ఉన్న కుటుంబంలో నవీ పిళ్లే జన్మించారు. సమాజంలో పాతుకుపోయిన తీవ్రమైన వివక్ష, వేర్పాటువాదాన్ని ధైర్యంగా ఎదుర్కొంటూ న్యాయవాదిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. వర్ణవివక్షకు వ్యతిరేకంగా గళమెత్తిన నెల్సన్ మండేలా వంటి ఎందరో ఉద్యమకారులకు ...మిగతా 2లో

రాష్ట్రపతిని కలిసిన

# ఇండియా కూటమి నేతలు

## "ఓట్ల దొంగతనం"పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేసిన విపక్షాలు

## ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి కోరినట్లు వెల్లడించిన రాహుల్

## ప్రధాని, హోంమంత్రి, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపణ

## సీఈసీ రాజీనామా చేయాలని, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరపాలని డిమాండ్

## సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిన విపక్ష కూటమి


2



# రాష్ట్రపతిని కలిసిన ఇండియా కూటమి నేతలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం)**

దేశంలో "ఓట్ల దొంగతనం" జరుగుతోందంటూ తాము చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తమను కోరినట్లు లోక్‌సభ విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వెల్లడించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ చుట్టూ అలుముకున్న వివాదంపై శుక్రవారం ఇండియా కూటమి నేతలు రాష్ట్రపతిని కలిసిన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సహా పలువురు విపక్ష నేతల ప్రతినిధి బృందం రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ముతో సమావేశమైంది. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, భారత ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వారు రాష్ట్రపతికి ఒక వినతిపత్రం సమర్పించారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కలిసి భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని రాష్ట్రపతికి తెలియజేశామని చెప్పారు. "మా ఆరోపణలను నిరూపించేందుకు ఆధారాలు ఇవ్వాలని ఆమె కోరారు. ఆమెకు సమయం ఉన్నప్పుడు తప్పకుండా ఆధారాలను సమర్పిస్తాం" అని రాహుల్ తెలిపారు. రాష్ట్రపతి తమ వాదనలను తిరస్కరించలేదని, ప్రశ్నించలేదని, సమావేశం సంతృప్తికరంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఈ అంశంపై సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించి, ప్రధాన న్యాయమూర్తికి కూడా ఒక వినతిపత్రం అందజేస్తామని రాహుల్ ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. రాష్ట్రపతి తమ వాదనలను ఓపికగా విన్నారని తెలిపారు. "ఓట్ల దొంగతనంపై మేం నాలుగు రోజులుగా చేస్తున్న ఆందోళనల గురించి రాష్ట్రపతికి వివరించాం. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చేసిన తీవ్రమైన తప్పిదాన్ని, ఎన్నికల కమిషన్ పనితీరుపై మా ఆందోళనలను తెలియజేశాం. ఈవీఎంలను పక్కనపెట్టి, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహించాలని మేం డిమాండ్ చేశాం" అని ఖర్గే వివరించారు.

టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. "మేం వినతిపత్రం ఇచ్చాం. దీనిపై విచారణ జరుపుతానని, వివరాలు పరిశీలిస్తానని, ఆధారాలు కావాలని ఆమె చెప్పడాన్ని మేం సానుకూల దృక్పథంతో చూస్తున్నాం. దేశ ప్రజలు ఆందోళనగా ఉన్నారు, రాజ్యాంగ పరిరక్షకురాలిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆమెను కోరాం" అని అన్నారు.

ఈ ప్రతినిధి బృందంలో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే, సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు. గత కొద్ది రోజులుగా ఎన్నికల కమిషన్, ఓటర్ల జాబితా సవరణ తీరుపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

# దసరా సందర్భంగా సొంతూళ్లకు ప్రజలు

మొదటి పేజీ తరువాయి

ప్రయాణికుల సౌకర్యం కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేసింది. రాష్ట్రవ్యాప్తంగా 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఇవాళ్టి నుంచి ఈనెల 18న తేదీ వరకు వివిధ జిల్లాలకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఈనెల 20వ తేదీ నుంచి 26 వరకు ప్రయాణికుల తిరుగు ప్రయాణం కోసం బస్సులను ఏర్పాటు చేయనుంది. దసరాకు ప్రభుత్వం ఈ నెల 10 నుంచి 22 వరకు పాఠశాలలకు సెలవులను ప్రకటించింది. తెలంగాణలో ఎంగిలిపూల బతుకమ్మతో రేపటి నుంచి బతుకమ్మ పండుగ ప్రారంభం కానుంది. ఈనెల 18వ తేదీన సద్దుల బతుకమ్మ వేడుకలతో ఈ వేడుకలు ముగియనున్నాయి. ప్రభుత్వపరంగానూ బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటుచేసినట్లు ఇటీవల మంత్రి సీతక్క తెలిపారు. ప్రభుత్వం తరపున 18న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య వేడుకలు జరగనున్నాయి

# మెట్రోపై ఆంక్షలెందుకు?

మొదటి పేజీ తరువాయి

సౌకర్యాలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేసింది. మూసివేసిన మెట్రో స్టేషన్ల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరింది.

**నిరసన శాంతియుతంగా సాగనివ్వాలి**

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది, ఎంపీ కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. రైళ్లను రద్దు చేయడం, మెట్రో స్టేషన్లను మూసివేయడం వల్ల ప్రజలు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇది శాంతియుత నిరసన మాత్రమేనని, ఇలాంటి పరిస్థితుల్లో రవాణా వ్యవస్థను పూర్తిగా నిలిపివేయడం ఎందుకని ప్రశ్నించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ, తమ ఆందోళన నిరసనకారుల గురించి మాత్రమే కాదని, దిల్లీకి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వేలాది మంది ప్రయాణికుల గురించి కూడా అని స్పష్టం చేశారు.

గురుగ్రామ్, గ్రేటర్ నోయిడా, తూర్పు దిల్లీ, దక్షిణ దిల్లీ ప్రాంతాల నుంచి జీవనోపాధి కోసం నగరానికి వచ్చే ప్రజలకు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. భద్రతా చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉందని ధర్మాసనం అంగీకరించింది. అయితే, ఆంక్షల పేరుతో అన్ని రకాల రవాణాను నిలిపివేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదని స్పష్టం చేసింది. ప్రతి ఒక్కరికీ సొంత కారు లేదా ప్రైవేటు వాహనం ఉండదని, చాలామంది ప్రజా రవాణాపైనే ఆధారపడతారని గుర్తు చేసింది.

**'రైళ్ల సంఖ్య తగ్గించొచ్చు- పూర్తిగా ఆపొద్దు'**

సుప్రీంకోర్టు వ్యాఖ్యలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వ తరఫు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ప్రభుత్వంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత జులైలో సీజేపీ నిర్వహించిన నిరసన సందర్భంగా హింస చోటుచేసుకున్న విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. అయితే, భద్రతా చర్యలు అవసరమైన స్థాయిలోనే ఉండాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మెట్రో రైళ్ల రాకపోకల సంఖ్యను తగ్గించవచ్చని, కానీ సేవలను పూర్తిగా నిలిపివేయకూడదని సూచించింది. రహదారులపై విధించిన ఆంక్షలను కూడా మరోసారి పరిశీలించాలని ఆదేశించింది. ఏయే ప్రాంతాల్లో ఆంక్షలు అవసరం, ఎక్కడ వాటిని సడలించవచ్చనే అంశంపై సమీక్ష జరపాలని పేర్కొంది.

**57 మెట్రో స్టేషన్లపై ఆంక్షలు**

సీజేపీ నిరసన నేపథ్యంలో దిల్లీలోని 57 మెట్రో స్టేషన్లలో ఆంక్షలు ప్రకటించారు. అక్టోబర్ 9, శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి సంబంధిత స్టేషన్ల ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను మూసివేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆ స్టేషన్ల మీదుగా వెళ్లే మెట్రో రైళ్ల రాకపోకల మధ్య వ్యవధిని కూడా పెంచే అవకాశం ఉందని వెల్లడించారు. మరోవైపు, రైల్వే సేవలపైనా నిరసన ప్రభావం పడింది. న్యూదిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లకు చేరుకోవాల్సిన పలు రైళ్లను రద్దు చేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. నిరసన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడటం అధికారుల బాధ్యతే అయినా అదే సమయంలో సాధారణ ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భద్రతకు, ప్రజల రోజువారీ అవసరాలకు మధ్య సమతుల్యత పాటిస్తూ ఆంక్షలు విధించాలని ధర్మాసనం స్పష్టం చేసింది.

సౌకర్యాలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేసింది. మూసివేసిన మెట్రో స్టేషన్ల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరింది.

**నిరసన శాంతియుతంగా సాగనివ్వాలి**

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది, ఎంపీ కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. రైళ్లను రద్దు చేయడం, మెట్రో స్టేషన్లను మూసివేయడం వల్ల ప్రజలు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇది శాంతియుత నిరసన మాత్రమేనని, ఇలాంటి పరిస్థితుల్లో రవాణా వ్యవస్థను పూర్తిగా నిలిపివేయడం ఎందుకని ప్రశ్నించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ, తమ ఆందోళన నిరసనకారుల గురించి మాత్రమే కాదని, దిల్లీకి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వేలాది మంది ప్రయాణికుల గురించి కూడా అని స్పష్టం చేశారు.

గురుగ్రామ్, గ్రేటర్ నోయిడా, తూర్పు దిల్లీ, దక్షిణ దిల్లీ ప్రాంతాల నుంచి జీవనోపాధి కోసం నగరానికి వచ్చే ప్రజలకు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. భద్రతా చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉందని ధర్మాసనం అంగీకరించింది. అయితే, ఆంక్షల పేరుతో అన్ని రకాల రవాణాను నిలిపివేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదని స్పష్టం చేసింది. ప్రతి ఒక్కరికీ సొంత కారు లేదా ప్రైవేటు వాహనం ఉండదని, చాలామంది ప్రజా రవాణాపైనే ఆధారపడతారని గుర్తు చేసింది.

**'రైళ్ల సంఖ్య తగ్గించొచ్చు- పూర్తిగా ఆపొద్దు'**

సుప్రీంకోర్టు వ్యాఖ్యలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వ తరఫు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ప్రభుత్వంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత జులైలో సీజేపీ నిర్వహించిన నిరసన సందర్భంగా హింస చోటుచేసుకున్న విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. అయితే, భద్రతా చర్యలు అవసరమైన స్థాయిలోనే ఉండాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మెట్రో రైళ్ల రాకపోకల సంఖ్యను తగ్గించవచ్చని, కానీ సేవలను పూర్తిగా నిలిపివేయకూడదని సూచించింది. రహదారులపై విధించిన ఆంక్షలను కూడా మరోసారి పరిశీలించాలని ఆదేశించింది. ఏయే ప్రాంతాల్లో ఆంక్షలు అవసరం, ఎక్కడ వాటిని సడలించవచ్చనే అంశంపై సమీక్ష జరపాలని పేర్కొంది.

**57 మెట్రో స్టేషన్లపై ఆంక్షలు**

సీజేపీ నిరసన నేపథ్యంలో దిల్లీలోని 57 మెట్రో స్టేషన్లలో ఆంక్షలు ప్రకటించారు. అక్టోబర్ 9, శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి సంబంధిత స్టేషన్ల ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను మూసివేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆ స్టేషన్ల మీదుగా వెళ్లే మెట్రో రైళ్ల రాకపోకల మధ్య వ్యవధిని కూడా పెంచే అవకాశం ఉందని వెల్లడించారు. మరోవైపు, రైల్వే సేవలపైనా నిరసన ప్రభావం పడింది. న్యూదిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లకు చేరుకోవాల్సిన పలు రైళ్లను రద్దు చేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. నిరసన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడటం అధికారుల బాధ్యతే అయినా అదే సమయంలో సాధారణ ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భద్రతకు, ప్రజల రోజువారీ అవసరాలకు మధ్య సమతుల్యత పాటిస్తూ ఆంక్షలు విధించాలని ధర్మాసనం స్పష్టం చేసింది.

# నవీ పిళ్లైకు నోబెల్ శాంతి పురస్కారం

మొదటి పేజీ తరువాయి

ఉద్యమకారులకు ఆమె న్యాయవాదిగా అండగా నిలిచారు. తన సుదీర్ఘ కెరీర్‌లో ఆమె దక్షిణాఫ్రికా హైకోర్టు న్యాయమూర్తిగా, రువాండా అంతర్జాతీయ క్రిమినల్ ట్రైబ్యునల్ (ఎఅఖీ), అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఎఅఅ) న్యాయమూర్తిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్‌గానూ సేవలందించారు. ఇటీవల వరకు ఆక్రమిత పాలస్తీనా భూభాగంపై యూఎన్ ఏర్పాటు చేసిన స్వతంత్ర అంతర్జాతీయ విచారణ కమిషన్‌కు అధ్యక్షత వహించారు. ప్రస్తుతం ఆమె మయన్మార్‌పై నమోదైన జాతి నిర్మూలన కేసులో అంతర్జాతీయ న్యాయస్థానం (ఎఅఏ)లో న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు.రువాండా ట్రైబ్యునల్‌లో నవీ పిళ్లే పాత్ర చరిత్రాత్మకమైనది. అత్యాచారం, లైంగిక హింసను కేవలం సాధారణ నేరాలుగా కాకుండా, మానవత్వానికి వ్యతిరేక నేరాలుగా, జాతి నిర్మూలన చర్యగా పరిగణించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. కేవలం విద్వేషపూరిత ప్రచారం ద్వారా జాతి నిర్మూలనకు ప్రేరేపించారన్న ఆరోపణలపై ఒక నిందితుడిపై విచారణ జరగడంలోనూ ఆమె ప్రభావం ఉంది. ఇది అంతర్జాతీయ న్యాయ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోయింది.ప్రపంచంలో యుద్ధాలు, ఘర్షణలు పెరిగిపోతున్నాయని, అంతర్జాతీయ చట్టబద్ధ పాలన తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోందని నోబెల్ కమిటీ తన ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది. అధికార రాజకీయాల ప్రాబల్యం పెరిగి, న్యాయ వ్యవస్థలు బలహీనపడుతున్నాయని పేర్కొంది. ఇలాంటి క్లిష్ట సమయంలో, శాంతికి న్యాయమే పునాది అని, అరాచకం, అధికార దర్పం మధ్య న్యాయాన్ని కాపాడే న్యాయమూర్తుల పాత్ర అత్యంత కీలకమని నొక్కి చెప్పింది.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన సంస్థలు, అధికారులకు అవార్డులు

**హైదరాబాద్ (రవీంద్ర భారతి), అక్టోబర్ 9(ప్రభాత ఉదయం)**

సమాచార హక్కు వారోత్సవాల్లో భాగంగా వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సంస్థలు, అధికారులకు గవర్నర్ అవార్డులు ప్రదానం చేసి సత్కరించారు.ఉత్తమ స్వచ్ఛంద సమాచార వెల్లడి – జిల్లా కేటగిరీ: నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్, టీజీ జెన్‌కో సీఎండీ ఎస్. హరీష్ అవార్డులు అందుకున్నారు.ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి అవార్డులు అందుకున్నారు.ఉత్తమ పనితీరు కనబరిచిన శాఖ: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు అవార్డు లభించగా, ఆ శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అవార్డును స్వీకరించారు.ఉత్తమ పనితీరు కనబ





రిచిన సచివాలయ శాఖ: ఆర్థిక శాఖకు అవార్డు లభించగా, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అవార్డును స్వీకరించారు. ఉత్తమ ప్రజా సమాచార అధికారులు (పీఐఓలు): ఖమ్మం కలెక్టరేట్ డీఆర్వో రామ్మూర్తి, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయ అసిస్టెంట్ కమిషనర్ ఎం.ఏ. నజీర్, మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, తెలంగాణ సమాచార కమిషన్ పీఐఓ జె. రాము అవార్డులు అందుకున్నారు. ప్రత్యేక కేటగిరీ: ఉత్తమ పనితీరు కనబరిచిన సంస్థగా టీజీఆర్టీసీకి సంబంధించి వై. నాగిరెడ్డి, రామగుండం తహసీల్దార్ రవీందర్‌రావు అవార్డులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్. సుభాష్‌రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్‌హర్ మహేశ్ దత్ ఏక్కా, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి వినయ్‌కుమార్, రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, వైష్ణవి మెర్ల, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా సమాచార అధికారులు, ప్రథమ అప్పీలేట్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : ఎస్పీ డి.జానకి, ఐపీఎస్

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

**మహబూబ్‌నగర్: అక్టోబర్ 9,( ప్రభాత ఉదయం)**



ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి, ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ పరిస్థితులను చూసి నిరుత్సాహపడకుండా, అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, చెడు స్నేహాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో రూపొందించిన సైబర్ నేరాల అవగాహన పోస్టర్‌ను జిల్లా ఎస్పీ ప్రదర్శించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ మున్సిఫల్ మేయర్ గుమ్మాల మమత, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపల్ జంగయ్య, సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్, టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్లు, కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్, 1400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పారదర్శకతోనే జవాబుదారీ పాలన.. తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్‌రెడ్డి











**గడిచిన 15 నెలల కాలంలో ఎంతో పురోగతి సాధించామన్న సిఐసి**

**కమిషన్ స్థాయిలో సగటున రోజుకు 60 కేసులు- నెలకు సుమారు 1200 కేసులు విచారించారిస్తున్నట్లు వెల్లడి.**

**అధికారిక లిఖితపూర్వక సమాధానానికి ప్రత్యేక విలువ.**

**2014 నుండి 2023 వరకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో 2000 కేసులకు పరిష్కారం**

**ముగ్గురు దరఖాస్తుదారులు దాఖలు చేసిన 4000 కేసుల కేసులను విచారించేందు పూర్తిస్థాయి ధర్మాసనం.**

**23 జిల్లాలు, 24 శాఖలలో సున్నా పెండింగ్ కేసులు సాధించామన్న డా. చంద్రశేఖర్‌రెడ్డి.**

**హైదరాబాద్, అక్టోబర్ 9(ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో సమర్థవంతమైన పారదర్శకమైన జవాబుదారీతనం పాలనను అందించాలనే లక్ష్యంతో నూతన దార్శనికతతో ప్రభుత్వం 2025 మే నెలలో సమాచార కమిషన్‌ను ఏర్పాటు చేసిందని తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. రవీంద్ర భారతీలో శుక్రవారం జరిగిన సమాచార హక్కు వారోత్సవాలు – 2026లో ఆయన గడిచిన 15 నెలల కాలంలో కమీషన్ సాధించిన పురోగతని వెల్లడించారు. ఈసందర్భంగా డాక్టర్ జి. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పౌరులు వేలాది టెలివిజన్ ఛానెళ్లు, బిల్డ్‌నౌ, భూ భారతి, మీసేవ వంటి ప్రభుత్వ పోర్టల్స్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాధనాల ద్వారా సమాచారాన్ని పొందుతున్నారని చెప్పారు. అయినప్పటికీ ప్రభుత్వ సంస్థ నుండి తపాలా ద్వారా అందిన అధికారిక లిఖితపూర్వక సమాధానానికి ప్రత్యేక విలువ ఉంటుందని తెలిపారు. అది ప్రామాణికమైనదిగా కాకుండా విశ్వసనీయమైన రికార్డును అందిస్తుంది కాబట్టి పౌరులు దానిని సంవత్సరాల తరబడి భద్రపరుచుకుంటారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం తెలంగాణలో సుమారు లక్ష మంది పౌరులు ఆర్టీఐ చట్టం కింద వివిధ కార్యాలయాల నుండి సమాచారాన్ని కోరుకుంటారని, ఈ దరఖాస్తులలో చాలా వరకు ప్రజా సమాచార అధికారి (పిఐఒ) స్థాయిలోనే పరిష్కరించబడతాయన్నారు. సమాచార కమిషన్‌కు ఏటా సుమారు 12,000 అప్పీళ్లు , ఫిర్యాదులు అందడమే కాకుండా సుమారు 18000 కేసులకు సంబంధించి పాత బకాయిలను కూడా కమిషన్ పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. గత 15 నెలల్లో తెలంగాణ సమాచార కమిషన్ కమిషనర్ల తోపాటు సిబ్బందికి డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో వారం రోజుల పాటు విస్తృతమైన ఆర్.టి.ఐ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు ఆర్.టి.ఐ పై జ్ఞానాన్ని పునశ్చరణ చేసుకోవడంతో పాటు నవీకరించుకోవడానికి దోహదం చేస్తున్నాయన్నారు. కమీషన్ కార్యాలయాన్ని న్యాయ, పరిపాలనా విభాగాలుగా పునః వ్యవస్థకరించడతో స్పష్టమైన బాధ్యతలు, విధుల కేటాయింపులు జరిగాయన్నారు. దాంతో కమిషన్ స్థాయిలో సగటున రోజుకు 60 కేసుల చొప్పున నెలకు సుమారు 1200 కేసులు విచారించారిస్తున్నట్లు తెలిపారు. కేవలం గత 15 నెలల్లో దాదాపు 20000 అప్పీళ్లు ,ఫిర్యాదులు విచారించి పరిష్కరించామన్నారు. ఈ విచారణల సమయంలో కమిషనర్లకు వేలాది మంది అప్పీలుదారులు, అధికారుల వాదనలు వినే అవకాశం లభించిందని. వాదనల సంభాషణలు, పదేపదే ఎదురయ్యే ఇబ్బందులను గుర్తించడానికి,ప్రభుత్వ అధికారులకు మరింత సంపూర్ణమైన సకాలంలో స్పందించేలా మార్గనిర్దేశం చేయడానికి ఉపయోగపడ్డాయన్నారు. జీరో పెండెన్సీ నమూనాను అవలంబించడం ఫలితంగా 23 జిల్లాలు, 24 శాఖలు కమిషన్ స్థాయిలో దాదాపు సున్నా పెండింగ్‌ను సాధించడం కమీషన్ పని తీరుకు నిద్శనంగా చెప్పారు. అంతే కాకుండా కొత్త కేసులను సకాలంలో పరిష్కరించడానికి పునాది వేసిందన్నారు. 2014 నుండి 2023 వరకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సుమారు 2000 కేసులను ప్రాధాన్యత ప్రాతిపదికన స్వీకరించి పరిష్కరించినట్లు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ముగ్గురు దరఖాస్తుదారులు కలిసి దాదాపు 4000 కేసులు దాఖలు చేయగా, ఆ కేసులను విచారించడానికి ఒక పూర్తి ధర్మాసనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక దరఖాస్తుదారుడి విషయంలో విచారణలు జరిపి ఉత్తర్వులు జారీ చేయగా, మిగిలినవి దరఖాస్తులను త్వరలో పరిష్కరించనున్నన్నామన్నారు. 26 జిల్లాల్లో ఆర్టీఐ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజా సమాచార అధికారులు , ఆర్థిక సహాయక అధికారుల తోపాటు పౌరులతో కలపి 10000 మందికి పైగా శిక్షణ ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు.ఆర్టీఐ కార్యకలాపాలను సులభతరం చేయడానికి కమిషన్‌తో సమన్వయం చేసుకునేందుకు ప్రతి శాఖ మరియు జిల్లాలో నోడల్ అధికారులను నియమించామన్నారు. పౌర స్నేహపూర్వక ఆర్టీఐ చట్టం అమలును ప్రోత్సహించడంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలు, విభాగాలు, హెచ్ఓడీలు, పీఐఓలు, ఎఫ్ఏఏలు, ఏపీఐఓలను గుర్తించి, శ్రేష్ఠతను ప్రోత్సహించేందుకు ఆర్టీఐ పనితీరు పురస్కారాలను అందజేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే ఆర్టీఐ చట్టంలోని 4(1)బి సెక్షన్ కింద ఉత్తమమైన , క్రమానుగతంగా నవీకరించబడిన స్వచ్ఛంద సమాచార వెల్లడి కోసం ఒక ప్రత్యేక పురస్కారాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది అత్యంత ముఖ్యమైన అజెండా అని, టీజీఐసీకి ఒక బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకురావడానికి ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లోగోను విడుదల చేయడం జరిందని తెలిపారు. క్రమానుగత పురోగతి నివేదికలను ఎప్పటికప్పుడు 'సమాచార దర్పణం' అనే న్యూసలెటర్ రూపంలో ప్రచురిస్తున్నామన్నారు. అందుబాటును మెరుగుపరచడానికి కేసుల షెడ్యూల్, నోటీసులు,తుది తీర్పు ఉత్తర్వులను టీజీఐసీ వెబ్‌సైట్‌లో ఉంచడంతో పాటు ఆన్‌లైన్ అప్పీళ్లను కూడా టీజీఐసీ వెబ్‌సైట్ ద్వారా స్వీకరిస్తున్నామని రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ తెలిపారు. కమిషన్‌లో హైబ్రిడ్ విచారణను ప్రారంభించి ఇప్పటివరకు దాదాపు 1000 అప్పీళ్లను ఆన్‌లైన్‌లో పరిష్కరించామన్నారు. హైదరాబాద్ నుండి నిర్వహించిన జిల్లా స్థాయి ప్రచార కార్యక్రమాలు, హైబ్రిడ్ విచారణల తో పౌరులు, అధికారులు దూరంగా ఉండి పాల్గొనే వీలు కల్పించడంతో పాటు సమయం, ఖర్చులను ఆదా అయ్యేలా చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు.2014 నుండి 2023 సంవత్సరం వరకు గల వార్షిక నివేదికలు తయారు చేసి, పదేళ్ల పెండింగ్ పనులను పరిష్కరిస్తూ శాసనసభ, శాసన మండలి ఉభయ సభల ముందు ఉంచినట్లు తెలిపారు. ఇక 2024, 2025 సంవత్సరాల వార్షిక నివేదికలు సిద్ధంగా ఉన్నాయని వాటిని కూడా త్వరలో ఉభయ సభలో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.ఆర్టీఐ అమలులో కార్యాచరణ ఏకరూపత పై నిర్వహించిన జాతీయ సదస్సు ఏఎస్‌సీఐ సహకారంతో అందరినీ ఒకచోట చేర్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్.సుభాష్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి.ఆనంద్, రాష్ట్ర అటవీశాఖ ప్రధాన అధికారి వినయ్ కుమార్, గర్నమెంట్ జిఏడి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్‌హూర్ మహేష్ దత్ ఎక్క, రాష్ట్ర సమాచార కమీషనర్లు దేశాల భూపాల్,పి.వి.శ్రీనివాసరావు,మొహసిన పర్వీన్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్ల తో పాటు టిజిఐసి ఇంచార్జి కార్యదర్శి స్వప్న రాచూరి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రిపురం బమ్రుకుందౌల పార్కు ను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత స్థానికులదే :





శాస్త్రిపురం లోని బమ్రుకుందౌల పార్కు ను సందర్శించి మార్నింగ్ వాకర్స్ తో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి .. బహదూర్ పుర ప్లై ఓవర్ రోడ్డు లో పారిశుధ్య సిబ్బంది తో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

### జోన్ పరిధిలో పారిశుధ్యం, ప్రాజెక్ట్స్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, అక్టోబరు 9 (ప్రభాత ఉదయం) :**

ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి కోట్లాది రూపాయలతో నిర్మాణం చేసిన శాస్త్రిపురం బమ్రుకుందౌల పార్కు ను స్థానికులే కాపాడుకోవాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం ఆయన బహదూర్ పుర, అత్తాపూర్, రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, జీ హెచ్ ఎం సీ ఎస్ ఈ, ఈ ఈ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విభాగం అధికారులతో కలిసి చాంద్రాయణ గుట్ట, బహదూర్ పుర, అత్తాపూర్ సర్కిళ్లలో పర్యటించారు. ప్రతిరోజు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్లపై ఎక్కడ చెత్త ఉండకూడదు అన్నారు. బండ్లగూడ, చాంద్రాయణ గుట్ట ప్రాంతాల్లో జరుగుతున్న ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

**పార్కు పరిసరాలు బాగుండేలా చూడాలి :**

శాస్త్రిపురం లోని బమ్రుకుందౌల పార్కు నిర్వాణ ను హైడ్రా జీహెచ్ ఎంసీ కి అప్ప చెప్పిందని తెలిపారు. పార్కులో చెత్త వేస్తున్నారని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మార్నింగ్ వాకర్స్ కు సూచించారు. పక్కనే ఉన్న నివాసాల వారు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తున్నారని, అలా చేయకూడదన్నారు. పార్కును పరిశుభ్రంగా ఉంచుకోవడం స్థానికులది, పార్కు కు వచ్చే సందర్శకులదే అని సూచించారు. భవిష్యత్తులో స్థానికులతో ఒక కమిటీ వేసి పార్కు నిర్వహణ బాధ్యత వారికే అప్ప చెప్పడం జరుగుతుందని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆహ్లాదకరమైన వాతావరణం ను కల్పించడానికి ఏర్పాటు చేసిన పార్కు ను పాడు చేసుకోవద్దన్నారు. జోనల్ కమిషనర్ వెంట రాజేంద్రనగర్ జోనల్ ఎస్ ఈ నరేందర్ గౌడ్, రాజేంద్రనగర్, అత్తాపూర్, బహదూర్ పుర సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్ లు బి సురేందర్ రెడ్డి, లోకపెద్ద మల్లారెడ్డి, అరుణ కుమారి, ఈ ఈ భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ లో విద్యుత్ సరఫరాలు అంతరాయం ఉండే ప్రాంతాలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 9(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గా ప్రసాద్ తెలిపారు. సెక్షన్ పరిధిలో కొత్త సర్వీస్ కనెక్షన్,నిర్వహణ పనులు,ట్రిమ్మింగ్ పనుల కారణంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఫీడర్ పరిధిలో ఉదయం 11:00 నుండి 11:30 గంటల వరకు (30 నిమిషాలు) విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. రాజేంద్రనగర్ ఎక్స్ రోడ్, బుద్వేల్, టీచర్ కాలనీ, యూనివర్సిటీ, జనచైతన్య ఫేజ్ ×ఎ, ××× చుట్టుపక్కల ప్రాంతాలు,ఉప్పర్‌పల్లి సబ్‌స్టేషన్ నుండి వచ్చే నాయుడు కాలనీ విద్యుత్ ఫీడర్‌కు కొత్త సర్వీస్ కనెక్షన్,నిర్వహణ పనులు,ట్రిమ్మింగ్ పనుల కారణంగా సరఫరా నిలిపివేయబడిందన్నారు. ఉదయం 10:00 నుండి 10:30 వరకు (30 నిమిషాలు) నాయుడు కాలనీ, అప్పర్‌పల్లి, వోంబే కాలనీ, ఐ సి ఎం కాలేజ్, సన్‌రైజ్ హోమ్స్, జనచైతన్య కాలనీ చుట్టుపక్కల ప్రాంతాలు. ఉప్పర్ పల్లి లోని సహారా హోమ్స్ ఫీడర్ విద్యుత్ స్పీకర్ పరిధిలో ఉదయం 11:30 నుండి రాత్రి 12:00 వరకు (30 నిమిషాలు) 9 నంబర్, ఎంఎం పహాడీ, ఖయ్యూం నగర్, 24 బస్తీ, జలాల్ బాబా నగర్ , చుట్టుపక్కల ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఏఈ రాజేంద్రనగర్ (8712470086)




## రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో లో గుర్తింపు యూనియన్ కోసం జరిగిన ఎన్నికలలో ఎంప్లాయిస్ యూనియన్ కూటమి ఘన విజయం

**బుద్వేల్, అక్టోబరు 9 (ప్రభాత ఉదయం) :**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) లో గుర్తింపు యూనియన్ కోసం శుక్రవారం జరిగిన ఎన్నికలలో ఎంప్లాయిస్ యూనియన్ (ఈ యూ), తెలంగాణ మజ్దూర్ యూనియన్ టీ ఎం యు), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ ఎం యు) కూటమి ఘన విజయం సాధించింది. గెలుపొందిన ఈ యూ కూటమికి రాష్ట్ర స్థాయిలో 340 ఓట్లు వచ్చాయి. ఓడిన టీ డబ్ల్యు యు కూటమికి 212 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. రీజినల్ స్థాయి గుర్తింపు కోసం జరిగిన పోరులో ఈ యూ కూటమికి 292 ఓట్లు వచ్చి విజయం సాధించారు. ఓడిన టీ డబ్ల్యు యు కూటమికి 239 ఓట్లు మాత్రమే పోలయ్యాయి 2018 తర్వాత ఆర్టీసీ ఎన్నికలు జరుగుతుండటంతో పోటీలో ఉన్న వారు నువ్వా.. నేనా అన్నట్లు ప్రచారం నిర్వహించారు. రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో లో 595 ఓట్లు ఉండగా, శుక్రవారం 586 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల నిర్వాహణ పర్యవేక్షణ అధికారిగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అర్చన తో పాటు వారి సిబ్బంది వ్యవహరించారు. రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజరు బి క్రిష్ణారెడ్డి ఎన్నికల నిర్వహణ కోసం కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ ఎన్నికల సందర్భంగా రాజేంద్రనగర్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ జరిగిన ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మీడియా ను. బయట వ్యక్తులను ఆర్టీసీ డి పోలోకి అనుమతించలేదు. ఈ ఎన్నికలలో తెలంగాణ వర్కర్స్ యూనియన్ ( టీడబ్ల్యుయు), స్టాఫ్ అం డ్ వర్కర్స్ ఫెడరేషన్ ( ఎస్ఈబ్లుఎస్), ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (ఐఎన్టీయుసీ) లు కలసి పోటీ చేయగా వారు ఓటమి పాలయ్యారు. మరో పక్క ఎంప్లాయిస్ యూనియన్ (ఈయు), టీఎంయు (థామస్ రెడ్డి), నేషనల్ మజూర్ యూనియన్ (ఎన్ఎంయు) లు విజయం సాధించాయి.



**గాంధీ భవన్ లో టీ పీసీసీ కో ఆర్డినేటర్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న మిద్దె శ్రీనివాసులు కు సమాచార హక్కు పై రూపొందించిన పుస్తకాన్ని బహుకరిస్తున్న సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్**

బుద్వేల్, ప్రభాత ఉదయం




బతుకమ్మ లతో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ లు.. పత్తి కుంట లో బతుకమ్మ లను వదులుతున్న విద్యార్థి నీలు

## రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**బుద్వేల్, అక్టోబరు 4 (ప్రభాత ఉదయం)**

ఈ నెల 10వ తేదీ నుంచి బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్నాయి. శనివారం నుంచి కళాశాలకు దసరా సెలవులు ఉండటంతో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీలు శుక్రవారం ఎంగిలి పూల బతుకమ్మ లను తయారు చేసి బతుకమ్మ ల ముందు ఆడి పాడారు. నూతన వస్త్రాలు ధరించి వచ్చిన యువతులు సంతోషంగా బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ లను హనుమాన్ నగర్ పత్తికుంట లో నిమజ్జనం చేశారు. కార్యక్రమ ంలో ప్రిన్సిపాల్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



## జేఎన్టీయూహెచ్ ఉపకులపతికి అండగా విద్యార్థుల గళం

**విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను దెబ్బతీసే తప్పుడు ప్రచారాన్ని సహించం -- చల్ల రామకృష్ణ రెడ్డి**

**కూకట్ పల్లి, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం)**

జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం గౌరవాన్ని, ఉపకులపతి గారి వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా జరుగుతున్న ప్రచారంపై విద్యార్థులుగా తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని చల్ల రామకృష్ణ రెడ్డి పేర్కొన్నారు.ఒక కళాశాల ప్రధానాచార్యులు, విభాగాధిపతి, విద్యార్థులు తమ కళాశాలలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించగా, తన పనుల దృష్ట్యా వీలైతే వస్తానని ఉపకులపతి చెప్పిన మాటను తప్పుగా అర్థం చేసుకుని వివాదం చేయడం తగదన్నారు.మహిళల ఉన్నతికి విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందనడానికి మహిళా రిజిస్ట్రార్ నియామకం, మహిళా ఆచార్యులు వివిధ బాధ్యతల్లో ఉండటమే నిదర్శనమని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం విద్యా వాతావరణానికి మంచిది కాదని, విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను కాపాడడం అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.



## కూకట్‌పల్లిలో సీఈసీకి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ

**ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలని విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్**

**కూకట్‌పల్లి, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం)**

భారత ఎన్నికల ప్రధాన అధికారి తక్షణమే రాజీనామా చేయాలని కోరుతూ కూకట్‌పల్లి వివేకానంద నగర్ నుండి ప్రధాన రహదారి వరకు విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘాల రాష్ట్ర కార్యదర్శులు మట్టే ప్రసన్న కుమార్, నగేష్, సతీష్ కుమార్ మాట్లాడుతూ... ప్రజల అనుమతి లేకుండా 13 కోట్ల మంది ఓట్లను తొలగించడం దుర్మార్గమని అన్నారు. ఎన్నికల సంఘంలోని ఇతర అధికారులతో చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజీనామా చేయకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మధు, చాకలి రాజు, నందు, విఘ్నేష్ చారి, రిషి, సతీష్, మహేష్, మహేందర్, మహమ్మద్ బిలాల్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలసిన రంగారెడ్డి, మహబూబ్ నగర్, హైదరాబాద్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి

## ఎమ్మెల్సీ ఎన్నికలలో మీ సహకారం అవసరం

**బుద్వేల్, అక్టోబరు 4 (ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి , మహబూబ్ నగర్ , హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న సామ రామ్మోహన్ రెడ్డి శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను మైలార్దేవుపల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో తన అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతు తెలపాలని ఆయన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కోరారు.



కుట్టు శిక్షణ లో పాల్గొన్న మహిళలు

## మహిళలు సాధికారత వైపు అడుగులు వేయాలి

**దుంబాల ఝాన్సీరెడ్డి**

**బుద్వేల్, అక్టోబరు 4 (ప్రభాత ఉదయం)**

మహిళలు స్వయం సమృద్ధి సాదించాలనే ఉద్దేశ్యంతో నెల రోజుల పాటు ఉచితంగా రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర మహిళా మండలి లో కుట్టు శిక్షణ ఇప్పించడం జరిగిందని శ్రీ వెంకటేశ్వర మహిళా మండలి అధ్యక్షురాలు దుంబాల ఝాన్సీరెడ్డి అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారిని ఆమె అభినందిస్తు వారు నేర్చుకున్న విషయాలను శుక్రవారం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి లో శిక్షణ కార్యక్రమాలను చేపట్టి ప్రోత్సహించడం జరుగుతుం దన్నారు. కుట్టు శిక్షణ నేర్పిస్తున్న మహ్మదీబేగం, సోఫియా పాతిమా లను దుంబాల ఝాన్సీరెడ్డి అభినందించారు. 50 మంది మహిళా సభ్యులకు ఉచిత కుట్టు శిక్షణ ఇప్పించడం జరిగిందని, త్వరలో రెం డవ బ్యాచ్ ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమలో మహిళా మండలి సభ్యులు అపర్ణ, పుష్ప, ప్రమీల, చంద్రకళ, సాజిత రెడ్డి, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.



భవానీ కాలనీ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## కాలనీల అభివృద్ధికి పెద్ద పీట ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**బుద్వేల్, అక్టోబరు 9 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కాలనీల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ బవానీ కాలనీ లో రూ. 2.51 కోట్లతో కాలనీలో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్లకు ఆయన జీహెచ్ఎంసీ ఎస్ఈ నరేందర్ గౌడ్ తో కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బవానీ కాలనీ లో అన్ని రోడ్లను వేయడం జరుగుతుందన్నారు. రోడ్లు వేసే సమయంలో కాలనీ వాసులు దగ్గరుండి నాణ్యతగా రోడ్లు వేయించుకోవాలన్నారు. అధికారులు త్వరగా పనులు ప్రారంభం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు అక్కెం క్రిష్ణ యాదవ్, మహ్మద్ ఎజాజ్, ఎ చంద్రకాంత్ రావు, ఎస్ వి సతీష్ కుమార్, నరోత్తంరెడ్డి, రూపేశ్, బాష, జి శ్రీనివాస్, ఎ వెం కటేశ్వర్ రావు, ఎ సత్యనారాయణ రెడ్డి, నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, ఎం ఎ నయీమ్, టి ప్రేం గౌడ్, ప్రభాకర్ రెడ్డి, రగడంపల్లి శ్రావణ్, సరికొండ వెంకటేశ్, గోల్కొండ రాజు, పెండ్యాల సాయి మల్లిక్, దుంబాల ఝాన్సీరెడ్డి, రవీందర్, నర్సింహ్మా, ఎ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్9 (ప్రభాత ఉదయం):**



నగరంలోని కార్ఖానా గడ్డ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకస్మిక తనిఖీ చేశారు విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. గదులు పరిసరాలు వంటగది ఇతర సౌకర్యాలు పరిశీలించారు భోజన నాణ్యత వంటకు ఉపయోగిస్తున్న పదార్థాల పరిశుభ్రత తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సిబ్బంది నీ ఆదేశించారు. వసతి గృహంలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు మరమ్మతులు చేసే సమయంలో విద్యార్థుల ను ఎలాంటి అసౌకర్యాలకు గురి చేయకుండా పనులు పూర్తి అయ్యేంతవరకు విద్యార్థులకు ప్రత్యామ్నాయ వసతి గృహానికి తరలించాలని సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడి భాగ్యలక్ష్మి, ఎస్ ఆర్ డబ్ల్యు ఓ తిరుపతి నాయక్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలనందనం నూతన భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రహరీ విద్యుత్ త్రాగునీరు ఇతర వసతులు కల్పించి వినియోగంలోనికి తేవాలని సూచించారు శిశు గృహాన్ని సందర్శించిన కలెక్టర్ కాసేపు చిన్నారులతో సరదాగా గడిపారు ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని పలకరించారు.

# రైతులు సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

**ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలు.**

**మేకలు, గొర్రెల బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలి.**

**జిల్లాలోని రిజర్వాయర్ల సామర్థ్యాల పెంపుతో నీటి వసతులు.**

**రైతులకు మేలు జరిగేలా శాస్త్రవేత్తలు కృషి చేయాలి.**

**ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు తగు చర్యలు అవసరం:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.**

**గద్వాలలో ఘనంగా కిసాన్ మేళా.**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(ప్రభాత ఉదయం):**





రైతులు ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ ప్రకృతి వ్యవసాయంపై ఎక్కువగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, ఆత్మ చైర్మన్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో శుక్రవారం గద్వాలలోని కెఎస్ ఫంక్షన్ హాల్ లో 'కిసాన్ మేళా' పేరుతో వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, రైతులు, శాస్త్రవేత్తలతో సమావేశ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథులు, ఇతర అతిథిలతో కలిసి వ్యవసాయ, మత్స్య, పశు సంవర్ధక, ఉద్యాన, తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్టాల్స్ లో ఏర్పాటు చేసిన ఆయా యంత్రాలను, ఇతర ఉత్పత్తులను రైతులతో కలిసి తిలకించి ప్రశంసించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా రైతులు ప్రతిభావంతులని, ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసినప్పటికీ ఎంతో కష్టపడి వివిధ పంటలు సాగు చేయడం అభినందనీయమన్నారు. రైతులు డ్రోన్స్ ను వినియోగించుకోవాలని, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. యూరియా యాప్ ద్వారా రైతులకు యూరియా వాడకంపై అవగాహన కలిగించడం జరిగిందన్నారు. దాంతో హెక్టార్ కు సగటున 500 కేజీల వరకు యూరియా వినియోగాన్ని తగ్గించడంతో జిల్లా వ్యాప్తంగా సుమారుగా 2330 టన్నుల యూరియాను తగ్గించడం జరిగిందన్నారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో జిల్లా రైతుల సంక్షేమానికి అధికార యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. జిల్లాలోని పలు రిజర్వాయర్ల సామర్థ్యాన్ని ప్రభుత్వం పెంచడంతో రానున్న రోజుల్లో సాగు, తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ పంటకు మంచి డిమాండ్ ఉన్నందున ఉమ్మడి జిల్లాలోనే జోగులాంబ గద్వాల జిల్లా రైతులు అత్యధిక ఎకరాల్లో సాగు చేశారని కొనియాడారు. జిల్లాలో పాల ఉత్పత్తి పెరిగేలా ఆవులు, గేదెల పెంపకం చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు, మేకలు పెంచే వారికి ప్రయోజనం చేకూరేలా బీమా పథకాన్ని ప్రవేశపెట్టినందున సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో 80 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నందున ప్రభుత్వాలు రైతులకు ఎంతో ప్రాధాన్యత నివ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఏ పార్టీలు అధికారంలోకి వచ్చినా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పథకాలను పకడ్బందీగా అమలు చేస్తే అన్నదాతలకు మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్తు సరఫరా ఉండాలని, కనీసం 18 గంటలైన ఇవ్వాలన్నారు. రైతుల కష్టానికి తగిన ఫలితం రావాలంటే వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, రైతులు బాగుంటేనే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తాయని, ఆయా రంగాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఎల్ నినో వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందు చూపు అవసరమని, అధికారులు సకాలంలో సరైన అవగాహన కల్పించడం వలన అన్నదాతలు నష్టపోకుండా ఆరుతడి పంటలు సాగు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. శాస్త్రవేత్తలు కూడా రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని పరిశోధనలు చేయాలని, రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ సమస్త మానవాళి జీవనాధారానికి మూలం రైతులేనని కొనియాడారు. అన్నదాతలు ఒకప్పుడు పంటలతో పాటు పాడికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారని, రైతులు పాడి పరిశ్రమపై కూడా దృష్టి సారించేలా సంబంధిత పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రోత్సహించాలన్నారు. మానవ తప్పిదాలతోనే పర్యావరణంలో కాలుష్యం పెరుగుతోందని అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ ను నిషేధించడమే కాక వాతావరణానికి హాని కలిగించే అన్ని కారకాలపై కొరడా జులిపించాలని ఫలితంగా భవిష్యత్తు తరాల మనుగడకు కృషి చేసిన వారమవుతామన్నారు. వర్షాలు సకాలంలో కురిస్తేనే రైతులు సుభిక్షంగా ఉంటారని, ఫలితంగా అన్ని రంగాలకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా రైతులకు మేలు జరిగేందుకు ఇటీవలే పలువురు ప్రజాప్రతినిధులు కర్ణాటక ముఖ్యమంత్రిని కలిసి ఆల్మట్టి డ్యాం నుంచి జూరాల ప్రాజెక్టుకు మూడు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరినట్లు గుర్తు చేశారు. నడిగడ్డను కరువు జిల్లాగా ప్రకటించాలని, అన్నదాతలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ఆదర్శ రైతులు ప్రకృతి వ్యవసాయం, ఇతర వినూత్న పద్ధతులతో చేస్తున్న పంటల సాగుపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, డీఏవో వీరప్ప, ఆత్మ డిప్యూటీ పీడీ జగ్గు నాయక్, గద్వాల పిఎసిఎస్ చైర్మన్ సుభాన్, ఇతర ప్రజా ప్రతినిధులు, పలువురు శాస్త్రవేత్తలు, అధికారులు, నేతలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## గద్వాలలోఎంప్లాయిస్ యూనియన్ విజయకేతనం

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(ప్రభాత ఉదయం):**

గద్వాల ఆర్టీసీ డిపోలో శుక్రవారం నిర్వహించిన ఆర్టీసీ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ (ఈడబ్ల్యూయు) విజయకేతనం సాగించింది. ఎంప్లాయిస్ యూనియన్ నుంచి అధ్యక్షులుగా గాల్ రెడ్డి, కార్యదర్శిగా గిరిరాజ్, పోటీ చేయగా, తెలంగాణ వర్కర్ యూనియన్ నుంచి అధ్యక్షులుగా వీకే చారి, కార్యదర్శిగా భాస్కర్ రెడ్డి పోటీ చేశారు. మొత్తం 371 ఓట్లకు గాను 363 ఓట్లు పోలు కాగ, ఎంప్లాయిస్ యూనియన్ కు 239 ఓట్లు పోలు కాగ, టీడబ్ల్యూ యు కు 114 ఓట్లు పోలయ్యాయి. దీంతో ఎంప్లాయిస్ యూనియన్ విజయకేతనం సాగించింది. తెలంగాణ ఆర్టీసీలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం గద్వాలలో జరిగిన కార్మిక సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఉదయం 5 ప్రారంభమైన పోలింగ్‌లో ఆర్టీసీ కార్మికులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డిపో పరిధిలో మొత్తం 371 మంది ఓటర్లు ఉండగా, వారిలో 363 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 99.30 శాతం పోలింగ్ నమోదైంది.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. ఓటు వేసిన అనంతరం కార్మికులు తమ విధులకు హాజరై యథావిధిగా ప్రయాణికులకు సేవలందించారు. అధిక సంఖ్యలో కార్మికులు ఓటింగ్‌లో పాల్గొనడంతో ఎన్నికల ప్రక్రియలో వారి చైతన్యం స్పష్టమైంది



## సమాచార హక్కు చట్టం అమలులో అధికారులు పారదర్శకత,జవాబుదారీతనం పాటించాలి

**ఆర్టీఐ వారోత్సవాల-2026 కార్యక్రమంలో గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా ప్రసంగాన్ని వీడియో ప్రసారం ద్వారా వీక్షించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందించాలి**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(ప్రభాత ఉదయం)**



సమాచార హక్కు చట్టం, 2005 ప్రకారం ప్రజలు కోరిన సమాచారాన్ని చట్ట నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆర్టీఐ వారోత్సవాలు--2026 సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేసిన ప్రసంగాన్ని గద్వాల ఐడీఓసీ సమావేశ మందిరంలో వీడియో ప్రసారం ద్వారా వీక్షించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.అనంతరం జిల్లా అధికారులకు సమాచార హక్కు చట్టం అమలుపై పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు అనేది కేవలం చట్టపరమైన విధానం మాత్రమే కాకుండా, ప్రభుత్వ వ్యవహారాలపై ప్రజలకు సమాచారం అందించే కీలక సాధనమని పేర్కొన్నారు.ఈ చట్టం పారదర్శక పాలనను బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వ కార్యకలాపాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. సమాచార హక్కు దరఖాస్తులను సక్రమంగా పరిశీలించి, దరఖాస్తుదారులకు ఖచ్చితమైన సమాచారాన్ని నిర్దేశిత గడువులోగా అందించాలన్నారు.సమాచార హక్కు చట్టం వారోత్సవాల సందర్భంగా గ్రామ,మండల, డివిజన్,జిల్లా స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తులను ఎలా అందజేయాలి,ఎలాంటి సమాచారాన్ని అడగకూడదు అనే విషయాలపై ప్రజలకు ముందుగానే తెలియజేయాలన్నారు.ప్రజలు అడిగిన దాని ప్రకారం ఆయా శాఖలలో ఉన్న సమాచారాన్ని కచ్చితంగా ఇవ్వడం అధికారుల బాధ్యతగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, పిఐఓలు, ఏపిఐఓలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు గద్వాల మైనారిటీ గురుకుల విద్యార్థిని అర్షియా ఎంపిక

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(ప్రభాత ఉదయం):**



తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ త్రో బాల్ జట్టుకు గద్వాల మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని అర్షియా ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ భవాని, వ్యాయామ ఉపాధ్యాయురాలు రాధ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఈ నెల 4న హైదరాబాద్ సమీపంలోని ఘట్‌కేసర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి త్రో బాల్ పోటీలలో అర్షియా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించింది. ఈ విజయం ద్వారా ఈ నెల (అక్టోబర్) 30 నుండి నవంబర్ 1 వరకు పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో జరగబోయే 34వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ త్రో బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున అర్షియా ప్రాతినిధ్యం వహించనుంది. జాతీయ స్థాయి పోటీలలో కూడా అర్షియా ప్రతిభ చాటి పాఠశాలకు, జిల్లాకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ప్రిన్సిపల్ భవాని, వ్యాయామ ఉపాధ్యాయురాలు రాధ మరియు అధ్యాపక బృందం ఆకాంక్షిస్తూ విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ కార్మిక విభాగం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్‌గా రాగిరి సాయిరాం గౌడ్

**కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా,సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరేలా చూస్తా**

**కూకట్ పల్లి, అక్టోబర్ 9(ప్రభాత ఉదయం)**



భారతీయ జనతా పార్టీ కార్మిక విభాగం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ గా తనకు అవకాశం కల్పించడం పట్ల సాయిరాం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు ఆందె శ్రీనివాస్ , రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో కార్మిక విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు పాటుపడతానని పేర్కొన్నారు.కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరేలా చూస్తానని, జిల్లాలోని ప్రతి మండలంలో కార్మిక విభాగాన్ని విస్తరిస్తానని ఆయన వెల్లడించారు




## కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ చన్ను పాషాకు ఘన సన్మానం

**కూకట్‌పల్లి, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం)**

కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్‌గా నియమితులైన మొహమ్మద్ చన్ను పాషా శుక్రవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్‌లో బండి రమేష్ మొహమ్మద్ చన్ను పాషా కి శాలువా కప్పి, స్వీట్లు అందించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మైనారిటీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు, పార్టీకి మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నవాజ్ ,పాషా, అక్బర్, సచిన్, బర్కత్ అలీ, ప్రసన్న కుమార్, అస్లాం, పర్వేజ్, రమణ, ఖాజా, రమాదేవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర స్థాయి తాయిక్వాండో పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎంపిక

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(ప్రభాత ఉదయం):**

తాయిక్వాండో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి అండర్-17 (ఖ-17) విభాగం తాయిక్వాండో పోటీలకు గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వంశీ ఎంపికైనట్లు హెచ్ఎం బి.విష్ణు, పీఈటి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు విద్యార్థిని అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా వంశీ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.




## పురుగులున్న డ్రై ఫ్రూట్స్ విక్రయాలు!

**నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(ప్రభాత ఉదయం):**



గద్వాల పట్టణంలోని మోర్ సూపర్ మార్కెట్ కాంప్లెక్స్‌లో ఉన్న ఒక డ్రై ఫ్రూట్స్ షాపులో నాణ్యత లేని, పురుగులు పట్టిన డ్రై ఫ్రూట్స్ విక్రయిస్తున్నారని బాధితుడు ఆరోపించారు. ఇలాంటి ఆహార పదార్థాల విక్రయాలతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పది రోజుల క్రితం సదరు షాపులో డ్రై ఫ్రూట్స్ కొనుగోలు చేశారు. వాటిని ఇంటికి తీసుకెళ్లి పరిశీలించగా పురుగులు ఉన్నట్లు గుర్తించానని తెలిపారు. దీంతో షాపు యజమానిని నిలదీయగా, తన తప్పును అంగీకరించకుండా, కొనుగోలు చేసిన వస్తువులను తిరిగి తీసుకునేది లేదని, ఎక్కడైనా ఫిర్యాదు చేసుకోవచ్చని చెప్పినట్లు ఆరోపించారు.అనంతరం ఇతర కస్టమర్లు కూడా డ్రై ఫ్రూట్స్‌ను పరిశీలించగా, వాటిలో పురుగులు ఉన్నట్లు గుర్తించారని బాధితుడు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే విధంగా నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయించడం సరికాదని ఆయన అన్నారు. సంబంధిత ఆహార భద్రతా అధికారులు సదరు షాపులో విక్రయిస్తున్న డ్రై ఫ్రూట్స్ నాణ్యతను తనిఖీ చేయాలని నిబంధనలకు విరుద్ధంగా నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608

# అర్ధరాత్రి వేళ ఆపన్నహస్తం.. ప్రమాద బాధితుడికి భాస్కర్ నాయక్ భరోసా!

## మానవత్వంతో స్పందించి వైద్య ఖర్చులకు రూ.10 వేల ఆర్థిక సాయం

**జడ్చర్ల:, అక్టోబర్ 9,( ప్రభాత ఉదయం)**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడికి స్వచ్ఛంద సేవకుడు, సామాజిక కార్యకర్త జర్పుల భాస్కర్ నాయక్ ఆపన్నహస్తం అందించారు. అర్ధరాత్రి సమయంలో ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి, బాధితుడి వైద్య ఖర్చుల కోసం 10 వేల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.జడ్చర్ల మండలం అల్వాల్‌పల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు శివ గౌడ్ బైక్‌పై గ్రామం నుంచి ప్రధాన రహదారిపైకి వస్తుండగా, హైవేపై మరోవైపు నుంచి వేగంగా వచ్చిన కియా కారు ఆయన బైక్‌ను ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో శివ గౌడ్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన గ్రామస్థులు వెంటనే స్పందించి, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం అంబులెన్స్‌లో ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించినట్లు గ్రామస్థులు తెలిపారు. అయితే, ఈ ఘటన నేపథ్యంలో సర్పంచ్‌తో పాటు కొందరు గ్రామస్థులు అక్కడే ఉండి పరిస్థితిని పరిశీలించారు.




**అర్ధరాత్రి ఫోన్.. వెంటనే స్పందన**

ప్రమాదంలో గాయపడిన శివ గౌడ్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అవసరమని గుర్తించిన గ్రామ సర్పంచ్ రాగుల రమేష్ అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో జర్పుల భాస్కర్ నాయక్‌కు ఫోన్ చేసి ప్రమాద వివరాలను తెలియజేశారు. విషయం తెలుసుకున్న భాస్కర్ నాయక్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించి, బాధితుడి వైద్య ఖర్చుల కోసం రూ.10,000 ఆర్థిక సాయం అందించారు.ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలవాలనే ఉద్దేశంతో, సమయం సందర్భం చూడకుండా తక్షణ సహాయం అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి చికిత్స అందించేందుకు ఆర్థికంగా తోడ్పాటు అందించడం ద్వారా భాస్కర్ నాయక్ తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు.

**సేవే లక్ష్యం.. ఆపదలో ఉన్నవారికి అండగా**

సమాజంలో ఎవరికి ఆపద వచ్చినా తమ వంతు సహాయం అందించేందుకు ముందుండే వ్యక్తులు ఎంతో అవసరమని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. ప్రమాదాలు, అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు అండగా నిలవడం ద్వారా బాధితుల్లో ధైర్యాన్ని నింపవచ్చని పలువురు అభిప్రాయపడ్డారు.

అల్వాల్‌పల్లి గ్రామానికి చెందిన శివ గౌడ్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలియగానే జర్పుల భాస్కర్ నాయక్ స్పందించి ఆర్థిక సాయం అందించడం పట్ల గ్రామ సర్పంచ్, మరియు రాగుల రమేష్‌తో పాటు గ్రామస్థులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆపద సమయంలో బాధితుడికి అండగా నిలిచిన ఆయన సేవాభావాన్ని కొనియాడారు.

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, అవసరమైన సమయంలో ఆదుకోవడం సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని ఈ ఘటన మరోసారి నిరూపించింది..




# వస్సుల జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**మిడ్జిల్: అక్టోబర్ 9,( ప్రభాత ఉదయం)**

మండల పరిధిలోని వస్సుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, పండుగ విశిష్టతను చాటిచెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వేడుకల్లో పాల్గొనడంతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు విద్యార్థుల్లో వాటి పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య,ఉపాధ్యాయులు తారా సింగ్, నిమ్మయ్య, సలీం తదితరులు పాల్గొన్నారు.



# గీతాంజలి రోబోటిక్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**పటాన్ చెరు, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం):**

ఇస్నాపూర్‌లోని గీతాంజలి రోబోటిక్ పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన పూల పండుగను పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణతో తరలివచ్చి, తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను పాఠశాల ప్రాంగణంలో కొలువుదీర్చారు.విద్యార్థులు,ఉపాధ్యాయులు బతుకమ్మల చుట్టూ చేరి లయబద్ధంగా చప్పట్లు కొడుతూ తెలంగాణ జానపద గేయాలను ఆలపించారు.కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యతో పాటు మన ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయడానికే ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పండుగల విశిష్టతను చిన్నతనం నుంచే అలవర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్9 (ప్రభాత ఉదయం):**

సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో బాలికా విద్యా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల విద్య ప్రాముఖ్యత, మహిళా సాధికారత, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ గురించి వివరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బోడ్ల గీతారాణి, అప్పిడి వకుల దేవి పాల్గొని బాలికల విద్య, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం గురించి ప్రసంగించారు. బాలికలు విద్యలో రాణిస్తూ అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించాలని వారు సూచించారు.అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థినులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, ప్రకృతి ప్రేమ, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విద్యార్థినులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో విద్య పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవభావాన్ని పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం కృషి చేసింది. కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్, ఎలగందుల సత్యనారాయణ, ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, బొడ్ల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, కొత్తూరు ముకుందం, కోట లక్ష్మారెడ్డి, డా. పోరండ్ల కిషన్, ఆచార్యులు, మాతాజీలు మరియు విద్యార్థినులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానచార్యులు మోర రణధీర్ తెలియచేసారు.




# సాంస్కృతిక వైభవానికి, సాంప్రదాయా,ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్9 (ప్రభాత ఉదయం):**

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించినటువంటి బతుకమ్మ మహోత్సవం దాండియా ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర వైభవాన్ని చాటి చెప్తుందని తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని అదే విధంగా భారతదేశంలో అత్యంత ప్రసిద్ధమైన సాంప్రదాయ జానపద నృత్యాలలో దాండియా ఒకటని, గుజరాత్ రాష్ట్రంలో ఉద్భవించి భారతదేశం అంతటా ప్రజాదరణ పొంది సాధారణంగా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ నృత్యం ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తుందని మరియు సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తుందని వారు చెప్పారు. దీనిని కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చాలా ఉత్సాహంతో నిర్వహిస్తారని వారు చెప్పారుబతుకమ్మ వేడుకల్లో సద్దుల బతుకమ్మకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, మహిళలు భక్తిశ్రద్ధలతో బతకమ్మలను పేర్చి ఆటపాటలతో వేడుకలను నిర్వహించారని, అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సైతం బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ఒక గొప్ప ఆనవాయితీ అని నేటికీ ఆ సంస్కృతిని పాటించడం స్ఫూర్తిదాయకమని చెప్పారు. చాలా అద్భుతంగా నిర్వహించినటువంటి వేడుకలలో భాగంగా విద్యార్థులు ఆలపించినటువంటి పలు బతుకమ్మ పాటలు దాండియా పాటలు ఆలోచింపచేసింది. మన రాష్ట్ర సంస్కృతిని చాటి చెప్పాయని వారు చెప్పారు. విద్యార్థినులందరూ అద్భుతమైనటువంటి కళాత్మక బతకమ్మలను తెచ్చారని ఉ అద్భుతమైన దాండియా నృత్యాలు చేసి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యాసంగి సాగు ప్రణాళికను నీటి లభ్యతకు అనుగుణంగా రూపొందించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం)**

యాసంగి సాగు ప్రణాళికను నీటి లభ్యతకు అనుగుణంగా రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వానాకాలం 2026 పంటల పరిస్థితులు, వర్షపాతం, వ్యవసాయ కార్యకలాపాలు, యాసంగి సాగు ప్రణాళిక, తాగునీటి సరఫరా, ఉపాధి పనులు, జల సంరక్షణ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... 2026 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే 17 శాతం లోటు నమోదైందని, అక్టోబర్ 1 నుంచి 9వ తేదీ వరకు వర్షపాత లోటు 99 శాతంగా ఉందని తెలిపారు. వానాకాలం 2026లో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు కలిపి 1.31 కోట్ల ఎకరాలకు పైగా సాగు నమోదైనట్లు పేర్కొన్నారు. వర్షాభావం కారణంగా పంటలు వాడిపోతున్న ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, ముఖ్యంగా పత్తి, వరి తదితర పంటలపై వర్షాభావ ప్రభావాన్ని అంచనా వేయాలని ఆదేశించారు.

**యాసంగి సాగు ప్రణాళికను నీటి లభ్యతకు అనుగుణంగా రూపొందించాలి**

యాసంగి 2026--27 సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు కలిపి 65.89 లక్షల ఎకరాల్లో సాగు జరిగే అవకాశం ఉందని ప్రధాన కార్యదర్శి తెలిపారు. గత యాసంగి సీజన్‌తో పోలిస్తే సాగు విస్తీర్ణం 29.3 శాతం తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, సాగునీటి వనరులను పరిగణనలోకి తీసుకొని సాగు ప్రణాళిక రూపొందించాలని, నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో వరి సాగును నిరుత్సాహపరుస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతు ఐడీల నమోదు పూర్తి చేయడంతో పాటు వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.




**ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించాలి**

గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా మిషన్ భగీరథ, సాగునీటి, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, ప్రజారోగ్య ఇంజినీరింగ్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని 14, గోదావరి నదీ పరివాహక ప్రాంతంలోని 20 జలాశయాల ద్వారా తాగునీటి అవసరాలు తీర్చుతున్నందున, ఏడాది అవసరాలకు సరిపడా నీటి నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చేతిపంపులు, నీటి సరఫరా పథకాలు, బహిరంగ బావులు సక్రమంగా పనిచేసేలా చూడాలని, అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

**ఉపాధి పనులు, జల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి**

గ్రామీణ ప్రాంతాల్లో వి.బి.-జి. రామ్ జి పథకం కింద కూలీలకు ఉపాధి కల్పిస్తూ పనులను వేగవంతం చేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. తెలంగాణ జలసిరి కార్యక్రమం కింద నిర్దేశించిన మ్యాజిక్ సోక్‌పిట్లు, ఫామ్ పాండ్లు, పెర్కొలేషన్ ట్యాంకులు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలను లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద కమ్యూనిటీ సోక్‌పిట్లు నిర్మించడంతో పాటు వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా అవసరమైన జల సంరక్షణ నిర్మాణాలను చేపట్టాలని సూచించారు.

**వర్షాభావ పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి**

యాసంగి సాగు ప్రణాళిక, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి అధికారులకు జిల్లా అదనపు




కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి ఆదేశాలు

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వానాకాలం పంటల పరిస్థితులను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు సకాలంలో వ్యవసాయ సలహాలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతకు అనుగుణంగా యాసంగి 2026--27 సాగు ప్రణాళిక రూపొందించాలని, తాగునీటి సరఫరా, గ్రామీణ ఉపాధి పనులు, జల సంరక్షణ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, నీటి లభ్యతకు అనుగుణంగా యాసంగి సాగు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను వేగవంతం చేస్తూ, తెలంగాణ జలసిరి, స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాల కింద జల సంరక్షణ నిర్మాణాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, సీపీఓ సౌమ్య, మిషన్ భగీరథ అధికారి రాజేశ్వర్ రావు, జిల్లా భూగర్భ జలాల అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# 20 పోల్స్ లైన్ స్ట్రీట్ లైట్ లైన్ ఏర్పాటు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్9 (ప్రభాత ఉదయం):**

విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం నుండి బతుకమ్మ పండగ ఉత్సవాలు ఏర్పాట్లలో భాగంగా గతం లో ఎన్నడూ లేని విధంగా శాశ్వత మార్గదర్శకంగా రామడుగు సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ ఆధ్వర్యంలో రామడుగు గ్రామంలో చొప్పదండి రూట్ లో మ్యడారం సత్తయ్య కట్టే మిషన్ నుండి అయ్యోరుకుంట చెరువు వరకు 20 పోల్స్ కరెంట్ లైన్ మరియు పరిమినెంట్ స్ట్రీట్ లైట్ లైన్ వేయడం జరిగింది.ఇందులకు గ్రామస్తులు మరియు మహిళలు ,రైతులు,సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గం వార్డు సభ్యులు మరియు విద్యుత్ అధికారులను అభినందించి హర్షం వ్యక్తం చేషారు.ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మహమ్మద్ మొహీజ్,ఉప సర్పంచ్ పెందోట రాజు మరియు పాలకవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్, కర్నె శ్రీలత - శ్రీనివాస్, ఎండీ. ఆరీఫ్, సిరికొండ పల్లవి - సాయి తేజ, నీలం అరుణ - లక్ష్మణ్, రాగం స్వప్న - రవి, మామిడి శ్రవణ్, కారుపాకల నరేష్, చంద అనిల్, సామంతుల సుజాత - తిరుపతి, మ్యాడారం అర్చన - అనిల్, మామిడి కుమార్, సిరిగిరి వెంకటేశం, విద్యుత్తు అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.